Assembles Of The Living Elohim, India Presents..................

SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం

Postal Regd. No. H/APM/01 Valid upto December 2005
Posted on 30th of Every Month
Annual Subscription Rs.50/-

To
Bro./Sis,

Editor & Publisher : Bro. Isaac E. Kusuma,
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : aotleindia@rediffmail.com
Phone : 08862-227613
Cell : 98493-85038

VOLUME : 5 August-September 2005 Pages : 4 Issue : 92,93

# విమర్శించి బోధించేది ఎవరు?

**(1. పేతురు 3:15,16 సామెతలు 26:5 ను బట్టి "విమర్శ బోధ చేస్తున్నారంటూ" మాపై చెడు ప్రచారం చేయుచున్న సాతాను సంబంధులకు మా సమాధానం)**

యేసుక్రీస్తు అనే నామము తప్పు, యషువ మెస్సీయ కరెక్టు: ఆదివారం ఆరాధన తప్పు, విశ్రాంతిదినమైన శనివారం కరెక్టు: ప్రభురాత్రి భోజనం అంటూ పగలు మన ఇష్టం వచ్చిన రోజున చెయ్యడం తప్పు, సంవత్సరానికి ఒక్కరోజు (నీసాను 14) మెస్సీయ మరణ దినమున రాత్రి సమయమునందు కరెక్టు: అంటూ వాక్యం ద్వారా అనేకమైన తప్పుడు సిద్ధాంతములను **విమర్శించి బోధించుచున్నందుకే** ఇతర సంఘాల నుండి బయటకు వచ్చి ఇందులో చేరి సత్యమును అంగీకరిస్తున్నారు.

**బోధించడమంటేనే విమర్శించడం (1 కొరింథీ 14:24) పరమ తండ్రియైన యావే గొప్ప విమర్శకుడు. విమర్శించి బోధించవాడు ఆయనే. ఆయన సేవకులు కూడా విమర్శించే బోధిస్తారు. విమర్శించుటవలన నిజమేదో తెలుస్తుంది. గనుక విమర్శ బోధకు అవసరం.**

## యావే విమర్శకుడు

1. యెషయా 3:13,14 యావే వాదించుటకు నిలువబడియున్నాడు. జనములకు **విమర్శించుటకు** లేచి యున్నాడు. యావే తన జనుల పెద్దలను వారి యధిపతులను **విమర్శింప** వచ్చుచున్నాడు.
2. ప్రసంగి 12:14 గూఢమైన ప్రతి యంశమును గూర్చి యావే **విమర్శ** చేయునపుడు ఆయన ప్రతి క్రియను మంచిదే గాని చెడ్డదే గాని తీర్పులోనికి తెచ్చును.
3. ప్రకటన 19:11 ఆయన నీతిని బట్టి **మిమర్శ** చేయుచూ యుద్ధము జరిగించుచున్నాడు.
4. 1 కొరింథీ 4:4 నన్ను **విమర్శించువాడు** సర్వాధికారియే.
5. యిర్మీయా 6:15, వారు తాము హేయక్రియలు చేయుచున్నందున సిగ్గుపడవలసివచ్చెను గాని వారు ఏ మాత్రమును సిగ్గుపడరు; అవమానము నొందితిమని వారికి తోచనేలేదు గనుక పడిపోవు వారితో వారు పడిపోవుదురు. నేను వారిని **విమర్శించు** కాలమున వారు త్రొటిల్లుదురని యవే సెవలవిచ్చుచున్నాడు.
6. మత్తయి 11:22,24, **విమర్శ** దినమందు...

## యావే సేవకులు విమర్శకులు / తీర్పరులు

1. ద్వితీ 21:15 వారి (లేవీయుల) నోటి మాట చేత ప్రతి వివాదమును దెబ్బ విషయమైన ప్రతి వ్యాజ్యమును **విమర్శింపబడవలెను.**
2. జనులు వాజ్యమాడునపుడు నా విధులను బట్టి వారికి తీర్పు తీర్చుటకై వారు **తీర్పరులు** గా **(విమర్శకులు)** నియమింపబడుదురు. యెహెజ్కేలు 44:24.
3. 1 కొరింథి 14:24 అందరి బోధ వలన తాను పాపినని గ్రహించి అందరి వలన **విమర్శింపబడును.** అప్పుడతని హృదయ రహస్యములు బయలుపడును.
4. పరిశుద్ధులు లోకమునకు **తీర్పుతీర్చుదురు** అని మీరెరుగరా? 1 కొరింథి 6:1-5

❖ **యోహాను బోధను పరిశీలిద్దాం! (యోహాను చేసింది విమర్శబోధ కాదా?)**

- నీవు నీ సోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను ఉంచుకొనుట న్యాయ్యము కాదని యోహాను చెప్పగా.... మత్తయి 14:3
- హేరోదు తన సహోదరుడగు ఫిలిప్పు భార్యయైన హేరోదియగు పెండ్లిచేసి కొనినందున యోహాను - నీ సహోదరుని భార్యను చేర్చుకొఉట నీకు న్యాము కాదని హేరోదుతో చెప్పెను. మార్కు 6:17.
- అయితే చతుర్ధాతిపతియైన హేరోదు చేసిన సకల దుష్కార్యముల నిమిత్తమును, అతని సోదరుని భార్యయైన హేరోదియ నిమిత్తమును, యోహాను అతని గద్దించినందుకు... లూకా 3:19.

❖ **నాతాను బోధను పరిశీలిద్దాం! (నాతాను చేసింది విమర్శబోధ కాదా?)**

- ప్రవక్తయైన నాతాను దావీదును ఊరియా భార్య విషయంలో గద్దించిన సంగతి కూడా చదవండి. 2 సమూ 12వ అధ్యాయం **(నాతాను చేసింది విమర్శబోధ కాదా?)**

**బైబిల్లోని బోధకులంతా విమర్శించే బోధించారు.** తప్పుడు పనులు చేసేవారు విమర్శబోధ ముందు ఆగలేరు. విమర్శబోధను తట్టుకోలేరు. అందుకే సైడ్ అయ్యిపోతారు. సాతాను సంబంధులు వాళ్ళ స్థానం నిలుపుకోలేక బయటకు పోతారు. (యోషయా 14:12,14)

పొరుగువారి భార్యలను చూచి సకిలించువారు (యిర్మియా 5:8) పొరుగువారి భార్యలతో వ్యభిచరించువారు (యిర్మియా 29:22) మందిరమునకు వచ్చు స్త్రీలతో వ్యభిచార సంబంధములు కల్గియుండువారు (1. సమూ 2:22) పరమతండ్రికి అసహ్యులు

**"అందుకాయన - తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసికొనువాడు తాను విడనాడిన ఆమె విషయమై వ్యభిచరించువాడగును. మరియు స్త్రీ తన పురుషుని విడనాడి మరియొకని పెండ్లి చేసికొనిన యెడల ఆమె వ్యభిచరించునదగునని వారితో చెప్పెను. మార్కు 10:11,12"** (మెస్సీయ చెప్పిన ఈ మాటలు విమర్శించినట్లు లేవా?)

**- భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల ఎలోహీంయగు యావే సెలవిచ్చుచున్నాడు. మలాకీ 2:16,14,15 వచనాలు కూడా చదవండి. (ఈ వాక్యం మివర్శించినట్లు లేదా?)**

వ్యభిచారులు ఆయనకి సేవకులుగా ఉండకూడదు. వ్యభిచారులు ఆయన సేవకులు కారు. **ముగ్గురు భార్యలను, ఇద్దరు భార్యలను కలిగినవారు వాక్య ప్రకారం వ్యభాచారులు గనుక సమాజంలో వారికి పదవులు గాని బలిపీఠం ఎక్కడానికి గాని అర్హతలు ఉండవు. వాక్యం తెలిసిన యాజకుడు వారిని సభ్యులుగా వచ్చి కూర్చుని వెళ్ళిపోవడానికే అనుమతిస్తాడు గాని బోధకులుగా అభిషేకించడు.** గనుక ఇలాంటి వ్యభిచారులు సంఘకాపరులు ఎలా అవుతారు? అధ్యక్షపదవి ఆశించువాడు ఏకపత్నీపరుషుడైన యుండాలని బైబిలు బోధిస్తుంటే (1 తిమోతి 3:2) వ్యభిచారులను సేవకు ఎలా అభిషేకించాలి? వాళ్ళు ఎవరికి సేవకులు? వాళ్ళని యావే అంగీకరిస్తాడా? యావే వాళ్ళను పిలిచాడా? రాజులను, యాజకులను కూడా వ్యభిచారులనుగా ఉండవద్దని బోధించిన యావే (ద్వితీ 17:17, లేవీ 21:7,13, సామెతలు 31:3) వ్యభిచారులను తన సేవకు పిలుచుటయా? **(బైబిల్లో ఏ వ్యభిచారిని పోల్చుకుని మీరు సేవ చేస్తున్నారో చెప్పండి?)** ఆయన పిలుపు లేకుండా సేవకని పరుగెట్టే దొంగ బోధకులు వీరే. **విశ్వాసులారా! మీ బోధకునికి ఎంత మంది భార్యలో అడిగి తెలుసుకుని అట్టి వ్యభిచార బోధకులను వదిలి సత్యమును వెంబడించండి. వ్యభిచార బోధకులు పరలోకమునకు అర్హులు కారు.**

**ప్రజలు చెడునుకోరుకున్నంతగా మంచిని కోరుకోరు. చూడండి ఈ ప్రజలు ఎవరిని కోరుకున్నారో? అయితే మరి శిక్ష అనుభవించవలసి వచ్చినప్పుడు తట్టుకునే శక్తి ఈ ప్రజలకు ఉన్నదా?**

- మాకు బరబ్బాయే కావాలి (మత్తయి 27:20), మాకు షేబయే కావాలి (2 సమూ 20:1-2), మాకు ఆచారమే కావాలి (మత్తయి 15:6), మాకు త్రాగుబోతు బోధకులే కావాలి (మీకా 2:11), మాకు మా రక్తసంబంధే కావాలి (న్యాయాధి 9:1-4), మాకు మా రాజే కావాలి (1 సమూ 8:19,20), మాకు అబ్షలోమే కావాలి (2 సమూ15:10), మాకు సంస్థే కావాలి (1 రాజులు 22:6), మాకు ఒక దేవత (బంగారుదూడ) కావాలి (నిర్గమ 32:1), మాకు దూడ యాజకులే కావాలి (2 దిన 11:14,15, 13:9), మాకు అనుకూల బోధకులే కావాలి (2 తిమోతి 3:4) ప్రజలకు సత్యము కన్నా అబద్ధములను, అబద్ధికులను నమ్మటే ఇష్టం (యిర్మీయా 5:30,31) కాని అబద్ధికులు అగ్నిగుండమునకే గాని పరలోకమునకు నిర్ణయింపబడినవారు కారు.

- మరియు ప్రస్తుతము నందు సమస్త శిక్షయు దు:ఖకరముగా కనబడునే గాని సంతోషకరముగా కనబడదు. హెబ్రీ 12:11. అలాగే ఈ వచనాలు కూడా చదవండి. ఆమోసు 5:10, మీకా 7:4, హోషేయ 14:9, 2 తిమోతి 4:3, సామెతలు 9:7, **నేను వారిని విమర్శించు కాలమున వారు తొట్రిల్లుదురని యావే సెలవిచ్చుచున్నాడు. యిర్మీయా 6:15,**

# దినములతో సంబంధం లేదంటున్న దొంగ బోధకులు

దినాలతో సబంధంలేదట, అన్ని దినాలు సమానమేనట, అది అపోస్తలుల బోధట; బైబిలు ఏమి చెప్తుందో చూద్దామా! ఈ దొంగ అపోస్తలుల (2 కొరింథీ 11:13,14) బోధను వాక్యంతో అరికడదామా! అయితే లేఖనాలను పరిశీలిద్దాం.

**దినములను ప్రవేశపెట్టింది పరమతండ్రియైన యావే.**

1. ఒక దినమాయెన .................................... ఆది 1:5 (ఆదివారము)
2. రెండవ దినమాయెను ............................... ఆది 1:8 (సోమవారము)
3. మూడవ దినమాయెను .............................. ఆది 1:13 (మంగళవారము)
4. నాలుగవ దినమాయెను ............................ ఆది 1:19 (బుధవారము)
5. అయిదవ దినమాయెను ............................ ఆది 1:23 (గురువారము)
6. ఆరవ దినమాయెను .................................. ఆది 1:31 (శుక్రవారము)
7. యేడవ దినమాయెను ............................... ఆది 2:3 (శనివారము)

కాబట్టి ఎలోహీం ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరిచెను ఆది 2:3. **యేడవ దినమంటే విశ్రాంతి దినమనే సంగతి చాలా మంది క్రైస్తవ బోధకులకే తెలియదు.**

ఒకసారి ఒక పెద్ద (గుడ్డి) బోధకుడు "యేడవదినమంటే శనివారమని మొదటిదినమంటే ఆదివారమని బైబిల్లో ఎక్కడుందో చూపించు" అన్నాడు. ఇతడు ఒక అపోస్తలుడట, ఇతడు బోధించేది అపోస్తలుల బోధంట, అయితే మత్తయి 28:1 చదువు అన్నాను.

**విశ్రాంతిదినము గడచిపోయిన తరువాత ఆదివారమున, మత్తయి 28:1.** నిజమైన అపోస్తలులైతే వాక్యం తీసి నోరు మయ్యిస్తారు. కాని ఇతడు దొంగఅపోస్తలుడు గనుక వాక్యం తీసి చూపించగానే నోరు ముయ్యిస్తారు. కాని ఇతడు దొంగఅపోస్తలుడు గనుక వాక్యం తీసి చూపించగానే నోరు మూసుకున్నాడు. వదరబోతుల నోర్లు మయ్యించవలసిన బాధ్యత వాక్యము నెరిగిన మనపై ఉంది. అన్ని దినాలు సమానమేనని బైబిల్లో ఎక్కడుందో చూపించమని తిరిగి ప్రశ్నించాను. దానికి అతడు కొంటెగా రోమా 14:5 తీసి తప్పించుకోవడాన్కి ప్రయత్నించాడు. అది మనుష్యులు అనుకుంటున్న అభిప్రాయము (సామె 18:2) గాని పరమతండ్రి చెప్పిన మాట కాదు. అదే రోమా 14:6 చూడమన్నానను **"దినమును లక్ష్యపెట్టువాడు సర్వాధికారి కోసమే లక్ష్యపెట్టుచున్నాడు."** పరమతండ్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక దినములు ముందు తెలుసుకుంటే దినాల సంగతి ఏదో నీకు అర్ధమవుతుంది. గనుక ఒకసారి లేవీయకాండం 23 అధ్యాయం పూర్తిగా చదివి, అలాగే యోబు 24:1 కూడా చదివి ఆయన ప్రత్యేక దినాలు ఏమిటో తెల్సుకోమన్నాను. ఏ దినము ఏమిటో ఇతడికి తెలియదు ఇతడు ఒక పెద్ద బోధకుడు. చెపితే వినడు అడిగితే చెప్పడు యిర్మీయా 7:27, 28 లోని దొంగ రకాలు వీరే. ఏదో విధంగా సబ్బాతుని తప్పించెయ్యాడాన్కి ఈ దొంగ బోధకులు ఆడే నాటకాలు యివి. గలతీ 4:10 కి వెళ్ళాడు. దీని అర్ధమూ ఇతడికి తెలియదు. కొలస్సీ 2:16,17 తీసాడు. సమాధానం చెప్పాను. ఇంకా ఏమైనా సాకులు ఉన్నాయోమో చూడు అన్నాను. ఏవిధం చేతనైనా సత్యాన్ని మూసి వెయ్యడానికే ఈ దొంగ బోధకులు తప్పుడు అర్ధాలు చెప్తుతూ తప్పించుకుని తిరుగుతూ ఉంటారు. దినాలతో సంబంధం లేదంటున్న దొంగ బోధకుల్లారా! ఈ క్రింది దినాలను మీరు ఎలా బోధిస్తారో నాకు కొంచెం వివరంగా చెప్పండి.

1. విశ్రాంతిదినము........................................ మత్తయి 12:8, 24:20.
2. పనిచేయదగిన ఆరు దినములు ...................... లూకా 13:14, యెహె 46:1
   (ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, దినములు కావా?)
3. ఉపవాస దినము............................................................ అ॥కార్య. 27:9.
4. పెంతోకోస్తను పండుగ దినము.......................................... అ॥కార్య 2:1
5. ఆ దినములు పులియని రొట్టెల పండుగ దినములు ............. అ॥కార్య 12:3
6. విమర్శ దినము ............................................................. రోమా 2:16
7. సర్వాధికారి దినము ....................................................... ప్రకటన 1:10
8. మహా దినమైన తీర్పు దినము ........................................... యూదా 1:6
9. కడవరి దినములు .......................................................... 1 తిమోతి 4:1
10. రక్షణ దినము ............................................................... 2 కొరింథీ 6:2
11. **బైబిలులో వ్రాయబడిన అనేక దినములు .......................** ?????

ఈ అన్ని దినములు సమానం కావే. ఏ దినానికి ఆ ప్రాముఖ్యత ఉంది. అన్ని దినాలు సమానం అనడం వేశ్యలక్షణం. ఆయన పరిశుద్ధపరచి, ఆశీర్వదించిన దినమును సామాన్యదినంగా మాట్లాడు ప్రతీ బోధకునిలోను వేశ్య ఆత్మ ఉన్నట్లే. గనుక అన్ని దినాలు సమానమని బోధించువారు వేశ్య ఆత్మ గలిగిన బోధకులు యెహెజ్కేలు 23:38.

అపోస్తలులు అన్ని దినాలు ఆరాధన చేసారనే వాదను చూద్దాం! సరే కొద్దిసేపు మీ వాదన ప్రకారమే మీరు అన్ని దినములూ యావేఆలయంలో కూడుకుంటున్నారా? అన్ని దినములూ మిఆరు ఆరాధన చేస్తున్నారా? ఒక్క ఆదివారం కూడుకుంటూ అ॥కార్య 2:46 చూపించడం మోసం కాదా? అన్ని దినాలు సమానమే, దినాలతో సంబంధం లేనపుడు **(సమయాన్ని చూడడానికి గడియారం, తేదీలను చూడడానికి క్యాలెండరు మీకు ఎందుకు?)** మహావేశ్య, మహాబబులోను ప్రవేశపెట్టిన ఆదివారపు ఆరాధన రోజునే మీరు కూడుకోవటంలో మీరు వేశ్యలని ఋజువుపర్చుకొనుటయేగదా? మిగతా రోజులలో తమరు ఎవరూ యావే ఆలయంలో కనబడరే? ఇంటింటా రొట్టె విరుస్తున్నారా? అసలు రొట్టె అంటే ఏమిటో బైబిల్లో ఏ రొట్టె దేనికి సాదృశ్యమో మీకు తెలియదే?

పులియని రొట్టెకు – పస్కారొట్టెకు – మాములురొట్టెకు తేడా చెప్పండి. 1పేతురు 3:15,16 ప్రకారం హేతువడుగు వానికి సమాధానం చెప్పమంటుంటే శాస్త్రులు, పరిసయ్యుల్లా నోరు మూసుకోవడం ఏమిటి? మౌనం వహించడమేమిటి? దొంగల్లా జారుకోవడం ఏమిటి? సమాధానం చెప్పలేని మీరు ఏరకం బోధకులు? ప్రశ్నలకి జడిసే మీరు అపోస్తలులెలా అవుతారు? దినములను గూర్చి సమయములను గూర్చి, కాలములను గూర్చి బోధించలేని (కీర్తన 104:19, యోబు 24:1, యిర్మియా 8:7, యెషయా 1:3) మీరు ఆదివారం పునరుత్థాన దినమనడం, ఆదివారం ఆరాధనకి యావేఆలయమునకు రమ్మనడం మోసం కాదా? మీరు దొంగ బోధకులైయుండి మాకేమి నీతులు నేర్పుతారు.

**సమాజంగా కూడుట మానక (హెబ్రీ 10:24) అంటే సబ్బాతుదినమున ఆరాధనకు కూడటం మానవ అని;** సమాజమందిరాలన్నీ సబ్బాతు రోజునే తెరవబడతాయి. పనిచేసే ఆరు దినములు (ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర) యావె ఆలయం మూయబడి సబ్బాతురోజున, నెలపొడుపు రోజున తెరువబడి ఉంటుందని యెహెజ్కేలు 46:1, లూకా 13:14 చదివి గ్రహించండి. మిఆరు చెత్త (యిర్మీయా 23:28) బోధిస్తూ సత్యమును బోధించే మమ్ములను వెక్కిరించుట ద్వారా మీరు సాతాను సంబంధులని ఋజువు పర్చుకొనుటయే. సాతాను వాక్యం ముందు నిలబడలేదు.

**సబ్బాతుని పాటించుట అనునది మెస్సీయ మాదిరి (లూకా 4:16) అపోస్తలుల మాదిరి (అ॥కార్య 17:2)** సబ్బాతుని ద్వేషించుట, కాదనుట దయ్యపు మాదిరి. నీ క్రియలను బట్టే నీవెవరో తెల్సుకోవచ్చును. **కళ్ళుమూసుకొని బోధించడం, ప్రార్ధన అంటూ బయలు భక్తుల్లా (1 రాజులు 18:28) కేకలు పెట్టడం, రంకెలు వేయడం, వాక్యంతో మాట్లాడదాం రండి అంటే పారిపోవడం, ఒకవేళ మాట్లాడితే బి.పి. రైజ్ అయిపోయి టెన్షన్ తెచ్చుకొని ఏడ్వడం, పెద్ద పెద్ద కేకలు వెయ్యడం ఇవి దయ్యపు లక్షణాలు. లోపల దయ్యపు ఆత్మ ఉంటేనే బయటకు ఈ లక్షణాలు కనబడతాయి.**

**ఆయనను ఎరిగియున్నానని చెప్పకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యము లేదు 1. యోహాను 2:4.**

**నీవు నిజంగా ఆయనను ప్రేమిస్తే ఆయన ఆజ్ఞలను గైకొనాలి. యోహాను 14:21.**

1. మారుమనస్సు పొందడం ఒక ఆజ్ఞ ................................ అ॥కార్య 17:30
2. బాప్తిస్మం పొందడం ఒక ఆజ్ఞ.................................అ॥కార్య 2:38, 10:48
3. తోటి సహోదరులను ప్రేమించడం ఒక ఆజ్ఞ...................... 2 యోహాను5–7
4. సమాజంగా కూడటం ఒక ఆజ్ఞ....................హెబ్రీ 10:24, 1 కొరింథీ 14:26
5. ఒకరి పాదములు ఒకరు కడగడం ఒక ఆజ్ఞ..................యోహాను 13:14,15
6. రొట్టె ద్రాక్షరసం తీసుకోవడం ఒక ఆజ్ఞ.........................1కొరి. 11:23,24
7. సమాజకాపరికి లోబడి ఉండడం ఒక ఆజ్ఞ........................ హెబ్రీ 13:7,17.

ఇలాంటి ఆజ్ఞలు ఇంకా ఎన్నో ఉన్నాయి మత్తయి 28:20 **నాకు ఆయన ఆజ్ఞలతో సంబంధంలేదు, బాప్తిస్మంతో సంబంధంలేదు, సహవాసంతో సంబంధంలేదు, పాదాలు కడగవలసిందిలేదు, రొట్టె – ద్రాక్షారసం అవసరంలేదు, ఎవరికి లోబడవలసిందిలేదు, ఆయన దినాలతో సంబంధంలేదు, ఆయన నియామక కాలములు అసవసరంలేదు, అనేది దయ్యపు ఆత్మ. ఈ దయ్యపు ఆత్మ ఆయన ధర్మశాస్త్రానిఇ లోబడదు (రోమా 8:7)** ఆయన ఆజ్ఞలను గైకొనకుండా ఏదోసోది చెపితే సాతాను సంబంధులు మోసపోతారేమో గాని పరమతండ్రి బిడ్డలు మోసపోరు. 1 సమూ 15:10–13, 14–22–24. గనుక వాళ్ళ క్రియలను బట్టి, వాళ్ళ బోధను బట్టి వాళ్ళు ఎవరో మనం తెలుసుకోగలం. గనుక ముందు ఆయన ఆజ్ఞలకు విధేయులు కండి.

**నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు యోహాను 14:21.**

**నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక సర్వాధికారీ, సర్వాధికారీ అని నన్ను పిలుచుట ఎందుకు? లూకా 6:46.**

**క్రియలు లేని విశ్వాసం మృతమే గదా? యాకోబు 2:26**

**క్రియలు లేని నీ సోదె భక్తి ఎక్సపోజ్ చెయ్యక నీ క్రియలు చూపించు, సర్వాధికారి యొక్క కాలములను సమయములను దినములను వెంబడించు.**

***Printed, Published and Owned by*** Issac E. Kusuma ***and Printed at*** Anu offest Printing Works Palakole - 534 260, W.G.Dt.,
***and Published at*** Malikipuram ***Editor*** Issac E. Kusuma ©. All Rights reserved.